చిన్నప్పుడు శశి మేము ప్రాణస్నేహితులం అంటే బాగుంటుంది. నా స్నేహితురాలు అంటేలోగా, చదువుకొన్నదీ, అక్కచెల్లిలే శశి ఒక్కత్తేనని చెప్పవచ్చును. శశి చిన్నతనంలోనే తల్లి పోయింది. చిన్నపిల్ల శశిని పెంచే దిక్కు లేక పాడుమాగుంటావుగారు తిరిగి వివాహం చేసుకొన్నారు. పూర్ణమ్మగారు మారడి తల్లి అయినా శశిని చక్కగా చూసుకొనేవారు. పదుమూరాధ రావుగారు అక్క భాగ్యంగారి కాకపోయినా కాలక్షేపానికి తోడు తోడుగా సంసారం చేసుకుపోయేవారు. నేను, శశి ఆ. ఎ. ఎ. ఎల్. సి. వరకు చదువుకొన్నాము. క్లాసులో నన్ను ఆడపిల్లలందరిలోనూ శశిదే ఎన్నడూ పూర్తు. ఏ చీటీ, చింతాలేని చిన్నతనంలో కూడా శశి అల్లరి పిల్లదిగా తిరిగేది కాదు. ఎస్. ఎస్. ఎల్. సి. పాసయ్యాక శశి కాలేజిలో జాయినయింది. శాక మా వాళ్ళ సెట్టింగా వివాహంచేసి అత్తవారింటికి పంపేరు. అప్పుడు మా అత్తవారు గోదావరి జిల్లాలో ఏదో సెట్లిమెంటులో వుండేవారు. అక్కడ నుంచి కొన్నాళ్ళకి నా భర్త ఉద్యోగము చేస్తున్న ఇండియరులో కాపురం పెట్టేము. ఇప్పుడు తిరిగి అలుదేశానికి పుట్టింటికొచ్చేను.

ఇంటికి వచ్చిన తర్వాతనుండి ఎంత వేళ శశి చూస్తానా అని ఆసక్తిగా వుంది. ఎలాగో తేనేవా పొద్దుగూకగా శశి వచ్చింది. "ఎక్కడికి మందుల పిల్లా ప్రయాణం" అని మా పెదిన ఆడగానే అడిగింది. ఎక్కడికో వెళ్ళేముందు అలా అడిగితే బాగా చాలా కోపం వచ్చేది. చిన్నప్పుడు ఎన్నోడిపించి గారికి మా ఎదిన విధిగా అలా అడిగేవి. ఇప్పుడు కోపం రాకపోగా నా మనస్సుకి ఏదేదో పాకి చెప్పి వెళ్ళిపోయేదేమో అని నేను వినిపించుకోకుండా గబగబా వెళ్ళిపోయేను. అదివారాలు పిదులంటు తిరగడమంటే మా పదినకు అట్టే ఇష్టముండదులెండి. ఆవిడదదో వ్యాపారం.

పదుమూరాధరావుగారిల్లు మా ఇంటి కట్టే దూరము లేదు. (శశి ఆమె భర్త పదుమూరాధరావుగారు పోయాక ఆ ఇంటోళ్ళే వుంటున్నారులెండి.) నే వెళ్ళేసరికి శశి ఎవరికోసమో ఎదురుచూస్తున్నట్లున్నది. తలుపు సాగుకొన్నది కాదేమో. పొడుగాటి జుట్టు బాగా జడవేసుకొన్నది. నన్నజాజులదండ ఒకటి జడలోంచి వేళ్ళాడుతున్నది. లేత ఆకుపచ్చ రంగు జార్జెట్ చీర, మేచింగుగా జాకెట్ వేసుకొంది. నన్నప్పుడు శశికి ఈ రెండు రంగులూ నచ్చేవికావు. ఆకుపచ్చ లేతరంగులంటేనే ఇష్టపడేది కాదు. శశి భర్త బాగా డబ్బున్నవాడని విన్నాను. కాని పంటిగోళ్ళే పగలులేవు. చేతికి రెండు జతల గాజులు, మెళ్ళో ఒక నెక్లెస్ వున్నాయి. ఈ అలంకారాలలోను శశి చాల మారిపోయింది పొడుగ్గా, సన్నగా చూడ ముచ్చటగా వుంది. నేను రావడము చూడలేనట్లుంది. అలాగే విలబడి కూర్చున్నది. "శశి! క్షేమమా?" అని పలకరిస్తూ కౌగిలి పెనవేసేసి.

"ఓహో మనవా! ఎప్పుడొచ్చేవు?" అంది. "నిన్న మెయిలులో వచ్చేను. నువ్వు ఈ పుట్టినే వస్తావని తెలిసి చూసిపోదామని వచ్చేను" అన్నాను. "అలాగా! లా, నిన్ను చూసి చాలా రోజులయింది. మా వారు కూడా తమాకే వస్తారు. వారి కోసమే ఎదురు చూస్తున్నాను" అన్నది శశి.

"మీ వారికి ఏమేనా పుట్టినరోజా? మీ అత్తవారు చాల భాగ్యవంతులని విన్నాను. ఇంతకీ నువ్వు అదృష్టం పంతురాలివి" అన్నాను వుత్సాహంగా.

"ఆ—అదృష్టానికేమిలే. ఉబ్బుగుండగానే పరా. జీవితంలో శాంతి వుండేదా. నా సంగతే చూడు. కావలసినంత డబ్బు వున్నదనే. ఇక్కడ అత్తవారిమీద లేకపోవడంచే పరస్వాతంత్ర్యం వుదే కాని మావారి ఉద్యోగం ఇక్కడ అని వాలుగ. [illegible] వున్నాను. ఇల్లంతా కూడా [illegible] కైనా కలసి, మెలసి వుండడానికి వీలులేదు. [illegible] ఇలా విరక్తజీవితంలోనే గడచిపోతున్నది, నా కాలం. ఇలా వస్తారు. అలా వెళతారు. నా కాళ్ళకి వర్జిస్తూ తిరిగుతుంటే, వెళ్ళేటప్పుడు తిరిగుతారు. అంటూ "నీ వారు ఎప్పుడు రాలేదమ్మా" అంటూ [illegible] రంగా శశి.

"ఇలా ఈ [illegible] కోసంలో ఒక్కత్తెవే ఎలా వుంటున్నావమ్మా. పాపి అతనితోపాటు నువ్వు [illegible]

శ్రీమతి ద్విపేదుల
విశాలాక్షి

[illegible] కూడదా" [illegible] కంటే ప్రపంచమేనా చూడదానికి అవుతుకదా" అన్నాను [illegible]

"అవును అదీ నిజమే. ఈ [illegible] గాని" [illegible] శశి [illegible] నేను నెమ్మదిగా ఒక్కొక్క [illegible] వున్నాను. ఇల్లంతా కూడ [illegible]

PEPS. 24-TEL.

'నా గొంతుక బాగా'
పుండు పడినందున
నేనుమ్రింగలేక పోయాను'
కాని పెప్స్
ఉపశమనం కలిగించి
పుండును మాన్పినవి



పెప్స్ టేబ్లెట్లు గొంతు, కొమ్ము బాధోపశమనమ్ము నివారకపారములు కలవి, మీరు పెప్సును వాడు సమయమునందు ఈ పారములు అవిరి అయి, మీ శ్వాసద్వారా గొంతుకలోనికి, శ్వాసమార్గం, శ్వాసకోశాలలోనికి కొనిపోబడుతాయి. ఇలా అవి మీరు పడి మిమ్ము బాధించే బాగాలను చేరుకుంటాయి. అందుకే పెప్స్ అంతశక్తివంతమైనవి, జగత్ప్రసిద్ధిగాంచినవి. పెప్స్ దగ్గులను ఆపివేస్తాయి, గొంతు పుండు బాధను ఉపశమింప జేస్తాయి, కఫమును కోసివేసి, శ్వాసబాధను పోగొట్టుతాయి. ఇన్ఫ్లుయెంజా, బ్రోంకైటిస్ చికిత్సకు అవి అమోఘమైనవి.

PEPS

పెప్స్ గొంతు, కొమ్ము టేబ్లెట్లు
మరియు మీ వారి అందరినిద్దా లభిస్తాయి.

సోలే ఏజంట్లు : దాదా అండ్ కో., 44 సైదాపేట్ రోడ్, మద్రాసు 3

చిన్నప్పుడు శశి తన పుత్రకాలేహా పరిగా వుంచుకోలేక పోయేది. అప్పటివీ అశ్రద్ధగా ఎక్కడపక్కడ పడే పేది. నేను ఎరిగిన చిన్నపాటి శశికి ఈనాటి శశికి పోలికే లేదు. ఈ నాగరికత అంతా భర్తగారి ప్రేమ వింగే అనుకొన్నాను. మనసుతో వుండబట్టక "ఐతే శశీ! ఇంత మార్పు నీలో ఎలా వచ్చింది? అన్నాను" చిన్నపాటి ముచ్చట్లు తలుచుకొని అంటున్నావా? అప్పుడు చిన్నపిల్లను. ఈనాడు స్పృహిణిని. చూడు, ఇలాటి లేతరంగు చీర ఎప్పుడేనా కట్టేనా? నేను తలలో జాజులు పెట్టుకోగా ఎప్పుడేనా చూసేనా ఇవన్నీ మార్పులుగానే నీకు కన్పడుతాయి. నాకు మాత్రం ఇవన్నీ సహజంగానే వచ్చేయా? మావారికి ముదుర రంగులంటే ఇష్టము లేదు. జాజిపూలంటె మహా ఇష్టం. రాక రాక ఆయన ఇంటికి వచ్చేవరికి ఆయన కిష్టంలేని విధంగా ఇల్లూ, నేనూ వుంటే ఎలాగుంటుంది. వారిది అతి కోమల హృదయం ఏ మాటా కఠినంగా అనరు. అన్నీ మనము పూహించి చెయ్యవలసిందే. ఇదిగో—ఇటు చూడు. నచ్చిన పాటనే స్నానం చేస్తారని వేడినీళ్లు పెట్టేను. తరువాత భోజనము చేస్తారో లేక ఫలహారము చేస్తారో తెలీదు. అందుకని రెండు తయారు చేయుం చేను. ఇంటినిండా మనుషులుంటే చికాకు పడుతారని పనివాళ్లనందరినీ పంపించివేసేను. ఇవన్నీ అతను చెప్తాడా? నే గ్రహించుకోవలసిందే. అతను ఎంత మంచివారంటే చెప్పలేనంత మంచివారే" అన్నది శశి ఆనందంతో. ఆ ఆనందంలో ఆమె ముఖము ఎందు చేతనో వికృతంగా కన్పించింది నాకు.

తరువాత కొంతసేపు ఆ మాటా ఈ మాట మాట్లాడేసరికి పొద్దు పోయింది. మళ్లా వస ్తానని చెప్పి ఇంటికి వచ్చేసేను. శశి తిరిగి యుధాస్థానంలో భర్త రాకకై నిరీక్షిస్తున్నట్లు నాకళ్లంత దూరము దాకా కనపడుతూనే వుంది.

2

భోజనాలయి పిల్లలంతా నిద్రపోయేసరికి ఇల్లంతా నిశ్శబ్దంగా, గాలివాన వెలసినట్లున్నది. మా అన్నయ్య సినిమాకు వెళ్లేడేమో? ఇంకా ఇంటికి రాలేదు. సావిట్లో దాసమీద పడినా నేను తీరుబడిగా కూర్చున్నాను.

"శశి కులాసాగా వుందా? ఏమిటి విశేషాలు, అంతా మా పదిన నిశ్శబ్దాన్ని భగ్నంచేస్తూ. ఆ కులాసాగానే వుంది, కాని అంత పెద్ద ఇంట్లోనూ ఒక్కత్తే ఎలా వుంటున్నదోకాని, చాలా కష్టం సుమీ" అన్నాను. "ఏమిటో పిచ్చికాని అంత మంది బంధువర్గాన్ని వదులుకొని ఒక్కత్తే వుంటుంది. ఎవరు దమ్మన్నా ఎక్కడికీ వెళ్లదు. ఇంతకీ గ్రహచారం కాకపోతే అంత అన్యోన్యంగావున్న దంపతులనట్లు భగవంతుడికి దయలేక పోవడమేమిటో" అన్నది పదిన విచారంగా.

"శశి భర్త కేంపులు గురించేనా మన్నన్నది" అన్నాను.

"కేంపులేమిటీ? అసలు ఆతను ఈ లోకంలోనే లేకుంటే?" అన్నది పదిన.

"శశి భర్త పోయాడా" అన్నాను ఆశ్చర్యంగా. "అవును! ఏడాదయింది. అప్పటినుండీ మరి స్త్రీ మీతం లేదు శశికి. ఇంతకీ ఈ సంగతి నీకు తెలుసునను కున్నాను" అన్నది పదిన వోదార్పుగా. ఒక్కమారు నా గుండె ఆగినంత పనయింది. నా ఆశ్చర్యానికంతు లేదు. అయితే శశి నిరీక్షణ ఎవరికోసం? నిజంగా వచ్చేవారికి వలె భోజనము, ఫలహారము సిద్ధముచేసి చూస్తున్నదే! శశి ప్రవర్తన పదిన లేదా? అని ఆను మానం పడింది. తన భర్త గురించి అంత గొప్పగా చెప్పింది. నా అనుమానానికి ఏమేనా ఆధారముందా? అని ఆలోచించేను. తుదకు ఏ సంగతి తేలక, నేను వెళ్లేసరికి వున్న పరిస్థితి చెప్పి "నీ వుద్దేశమేమి టన్నాను" పదినతో.

"అవును—పాపం—ప్రతి శుక్రవారమూ ఆలాగే చూస్తుంది. వెర్రి పిల్ల, ఈ లోకంలోలేని ఆ భర్త ఎలా వస్తాడు. దానికి కారణమేమిటంటే, ఏడాది క్రిందట ఆ రోజున తన భర్త వస్తాడని నువ్వు చూపిన విధంగా అన్ని ఏర్పాట్లు చేయించి ఎదురు చూస్తున్నది శశి. కొంచెము పీకటి పడుతున్నదనగా తన భర్తకు మారుగా అతని మృతదేహాన్ని కలుసు కోగలిగింది. ఆ వార్త వినినవెంటనే స్పృహతప్పి పడిపో యింది. తిరిగి నెల రోజులదాకా తెలివి రాలేదు. తెలివి వచ్చినా మతి స్థిరముతప్పి తన భర్త జీవించే వున్నా డనీ, ప్రతి శుక్రవారము పూర్వంలాగే వస్తాడనీ ఎదురుచూస్తుంది. చాల రాత్రిదాకా అలా చూసి ఇవాళకి రాలేదు. మళ్లా వారము వస్తారనుకుంటుంది. ఎవరు చెప్పినా వినదు అంతే అన్నది" పదిన చిలుకగా.

ఆ భగవంతుడు ఆమెకు కీడులో మేలే చేసేడు. ఆ మతిస్థిరము లేకపోతే, తన భర్త జీవించే వున్నా డన్న ఆశే లేకపోతే, శశి ఏనాడో ఈ లోకాన్ని విడిచేది. అంతులేని నిరీక్షణలో లేశమాత్రమైనా విచారం లేకుండా, ఆనందంతో తన జీవితాన్ని ఇలా గడపగలి గేదా? అనుకొన్నాను.

"మా వాళు ఎంత మంచివారంటే చెప్పలేనంత మంచివారు" అన్న శశి మాటలు, ఆమె ముఖము జ్ఞాపకం వచ్చేయి. ఈ మాటు ఆమె ముఖంలో కన్పించింది వికృతమైనదీ కాదు, లోకాతీతమైన భర్త ప్రేమ. అంతులేని నిరీక్షణ ★

1957 వ సంవత్సరపు శ్రేష్ఠమైన 6 గుండ్ల చేతి తుపాకి

లైసెన్స్ అవసరంలేదు.



ఈ చేతి తుపాకిని పొగడడం నూ ధ్వనికి వెలుతు విచ్చేటట్టు బుంధును. ఇది అమెరికాలో తయారై దిగుమతి కాబడినది. దీని విశేష మేమనగా ఒక దఫా 6 గుండ్లను అమర్చగల ఒక గతి దీనియందు గలదు. మీటను అదమగానే గడి తలుపు తెరుచుకోబడి ఈ 6 గుండ్లు ఒకటి తరువాత మరొకటిగా అతివేగంగా ఒకేవుత్పత్తిని ఏడు బలమైన శబ్ద తుపాకి కాల్పు వారివికూడా భ్రమింపజేయును. మీ ప్రాణాన్ని, ఆస్తిని కాపాడుకొనుటకు ఈ తుపాకీని మించినది వేరొకటియులేదు దీని శక్తియు, ధ్వనిశబ్దము అడవిమృగాలను భయపడేటట్లుచేస్తుంది. అసలు రివాల్వర్ తుపాకి వలె వుంటుంది. సైజు 13"×4" ఈ తుపాకులు మావద్దమాత్రమే లభించును.

నం. 9999. 12 గుండ్లు రు. 6–12–0 స్పెషలు క్వాలిటీ 12 గుండ్లు రు. 8–12–0.

తపాలుదార్జి ప్రత్యేకం. చేతి తుపాకి మూడు 1 బుద్ధి 75 పెండ్లు.

విడి గుండ్లు ప్రత్యేకంగా డజను రు. 1–8–0

గమనిక : మీ పేరు, విలాసము ఇంగ్లీషులో వ్రాసి పంపండి.

AMERICAN TRADING COMPANY, (A.P.W.)

NAKODAR (PUNJAB)